# First Meeting of the India-UK Joint Working Group on Cyber Deterrence

November 25, 2021

## సైబర్ నేరాల నియంత్రణపై భారత్-యూకే జాయింట్ వర్కింగ్ గ్రూప్ మొట్టమొదటి సమావేశం

నవంబర్ 25, 2021

1. సైబర్ నేరాల నియంత్రణపై భారత్-యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) జాయింట్ వర్కింగ్ గ్రూప్ యొక్క మొట్టమొదటి సమావేశం 2021 నవంబర్ 25న వర్చువల్ పద్ధతిలో జరిగింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)కు చెందిన జాయింట్ సెక్రటరీ (సైబర్ దౌత్యం) శ్రీ అతుల్ మల్హరి నేతృత్వం వహించారు. యూకే ప్రతినిధి బృందానికి విదేశీ కామన్వెల్త్ అభివృద్ధి కార్యాలయానికి (ఎఫ్‌సీడీఓ) చెందిన సైబర్ డైరెక్టర్ శ్రీ విల్ మిడిల్‌టన్ సారథ్యం వహించారు. ఇరు దేశాలకు చెందిన ఆయా మంత్రిత్వ శాఖలు అలాగే డిపార్ట్‌మెంట్‌ల నుండి సీనియర్ సైబర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

2. సైబర్ నేరాల నియంత్రణకు సంబంధించి పలు కీలక అంశాలను ఇరు పక్షాలు చర్చించాయి. అలాగే న్యూఢిల్లీలో 2018 ఏప్రిల్ 17న సంతకాలు జరిగిన సైబర్ రిలేషన్‌షిప్ కోసం భారత్-యూకే ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం కింద ప్రస్తుతం ఉన్న ద్వైపాక్షిక సైబర్ సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి గల మార్గాలపై కూడా చర్చలు జరిపారు.

3. సైబర్ నేరాల నియంత్రణలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించడానికి అలాగే సమర్థవంతమైన సైబర్ నేరాల నియంత్రణ వ్యూహాలను రూపొందించడంపై క్రమంతప్పకుండా సంప్రదింపులు జరిపేందుకు ఒకరికొకరు సన్నిహితంగా పనిచేయడానికి భారత్ మరియు యూకే అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.